# పంచారామాలూ - పరిసర క్షేత్రాలు



పి.యస్.యమ్. లక్ష్మి

# పంచారామాలూ, పరిసర క్షేత్రాలు

రచన

పి. యస్. యమ్. లక్ష్మి

# సమర్పణ

రాబోయే కార్తీకమాసం సందర్భంగా పంచారామాలు, వాటి పరిసర ఆలయాల చరిత్ర నలుగురితో పంచుకోవాలనిపించింది. ఈ కధలను అనేకమంది అనేక రీతులలో ఇదివరకే చెప్పినా, భగవద్ కధలు ఎంత చెప్పినా, ఎంత విన్నా తనివితీరదుకదా. అందుకే మళ్ళీ ఇంకోసారి.

ఏ జన్మ పుణ్య శేషమో తెలియదుగానీ, భగవంతుడు మాచేత అనేక ఆలయ సందర్శనలు చేయించి, ఆ క్షేత్రాలగురించి వీలయినంత ప్రచారం చేయిస్తున్నారు. అందుకే కార్తీకమాస సందర్భంగా విడుదల చేస్తున్న ఈ పుస్తకాన్ని, నా చేయి పట్టుకుని నడిపించే నా గురువు శ్రీ షిర్డీ సాయిబాబా పాదారవిందాలకు భక్తితో సమర్పించుకుంటున్నాను.

పి.యస్.యమ్. లక్ష్మి

# కృతజ్ఞతలు

ఏ యాత్ర చేయాలన్నా తోడు ముఖ్యం. అన్నివిధాలా నాకు తోడు నీడై, నా జీవిత యాత్రకేకాక ఈ యాత్రలన్నింటికీ కూడా ఆసరాగా నిలిచే మా వారు శ్రీ వెంకటేశ్వర్లుగారికి పుస్తక ముఖంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

ఇందులోని శ్రీ శక్తీశ్వరస్వామి, యనమదుర్రు, వ్యాసం మాలిక వెబ్ పత్రికలో ప్రచురించబడింది. మాలిక యాజమాన్యానికి నా కృతజ్ఞతలు.

కినిగె వారి ప్రోత్సాహంతో నా ఈ మూడవ ఇబుక్ ప్రచురించబడుతోంది. కినిగె యాజమాన్యానికి, ముఖ్యంగా శ్రీ చావా కిరణ్ కుమార్ గారికి పుస్తక ముఖంగా నా కృతజ్ఞతలు.

పి.యస్.యమ్. లక్ష్మి

# ముందు మాట

కార్తీక మాసం... ఆధ్యాత్మిక చింతనకలవారికి ఎంతో పవిత్రమైన మాసము. ఈ మాసంలో నదీ స్నానాలకి, దీపారాధనలకి, శివారాధనలకి, దానాలకీ, ఉపవాసాలకి ఎంతో ప్రాముఖ్యమున్నది. ఈ నెలలో శివాలయాలలో దీపదానాలు, సాలిగ్రామదానాలు, చేస్తారు చాలామంది. శివాలయాలన్నీ భక్తులతో కళకళలాడతాయి. వీటిలో ప్రఖ్యాతిపొందిన పంచారామాల పేరు వినని తెలుగువారు వుండరంటే అతిశయోక్తికాదు. పరమ శివుని ఆత్మలింగం భాగాలయిన ఈ పుణ్యక్షేత్రాలలోని శివ రూపాలను దర్శించి తరించాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు.

ఈ మధ్య కొందరు ఈ ఐదు క్షేత్రాలనూ ఒకే రోజు దర్శించే ప్రయత్నం కూడా చేస్తున్నారు. కొంచెం శ్రమతో కూడుకున్న పనిగానీ అసాధ్యమయితే కాదు. పైగా ఆర్.టీ.సీ, ఆంధ్ర ప్రదేశ్ టూరిజం వారుకూడా కార్తీక మాసంలో ఈ ఐదు క్షేత్రాలకూ ప్రత్యేక బస్సు సదుపాయం కల్పిస్తారు. రెండు రాత్రులూ, ఒక రోజు వుండే ఈ యాత్రలగురించి ఎ.పి.యస్.ఆర్.టీ.సీ. వారినీ, టూరిజం డిపార్టుమెంటులోనూ కనుక్కోండి. వారితో వెళ్తే, మనం పబ్లిక్ ట్రాన్స్పోర్టులో వెళ్ళినదానికన్నా ఖర్చు కొంచెం అధికమయినా, మనకి ఏ ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లూ వారే చూస్తారు.

వీరు ఇంతకుముందు ఏర్పాటుచేసిన టూర్ లో హైదరాబాదునుంచి రాత్రి 9-30కి బయల్దేరిన బస్సు మర్నాడు ఉదయం స్నానాల తర్వాత విజయవాడలోని కనక దుర్గమ్మని దర్శించి, అక్కడనుండి అమరావతిలోని అమరేశ్వరస్వామిని, మధ్యాహ్న సమయంలో భీమవరం భీమేశ్వరస్వామిని, తర్వాత పాలకొల్లు క్షీరా రామలింగేశ్వరస్వామిని, తదనంతరం ద్రాక్షారామం, తర్వాత రాత్రికి సామర్లకోటలోని కుమరారామాన్ని దర్శించి తిరుగు ప్రయాణమై మరునాడు ఉదయం హైదరాబాదు చేరారు.

లేకపోతే మీ వాహనాల్లో బయల్దేరండి. అలా అయితే సమయాన్నిబట్టి సమీప ప్రదేశాల్లోని ఆలయాలుకూడా దర్శించవచ్చు. బయల్దేరేముందు ఆ క్షేత్రాలగురించి, ఆ చుట్టుపక్కల చూడవలసిన ఇతర ప్రదేశాలగురించిన వివరాలు కొంచెం తెలుసుకోండి మరి..

దూరాలవారయితే ముందే పంచారామాల పరిసర ప్రాంతాలలో ఎక్కడైనా బసచేసి, మీరు యాత్ర చేయాలనుకున్న రోజు ఉదయమే బయల్దేరి సాయంకాలం మళ్ళీ బసకొచ్చేయచ్చు. ఇలా అయితే కొంచెం శ్రమ తక్కువవుతుంది.

ఈ పుస్తకంలో మీ కోసం పంచారామాల గురించే కాక, వాటి పరిసరాలలోవున్న ఆలయాల గురించి కూడా తెలియజేశాను. అయితే ఇవన్నీ ఒకేసారి చూడటం కుదరదు. మీ మీ వీలునిబట్టి ఏ ఏ ప్రదేశాలు చూడాలో ముందే ప్లాను వేసుకోండి.

ఆలయ దర్శనం మధ్యాహ్నం 12 – 4 మధ్య కుదరకపోవచ్చు. చాలా ఆలయాలు ఆ సమయంలో మూసేస్తారు. మీరు ప్లాను చేసుకునేటప్పుడు ఈ విషయం కూడా గుర్తుపెట్టుకోండి. తర్వాత ఆహారం. ఈ కాలంలో చిన్నో చితకో, ఎక్కడబడితే అక్కడ హోటల్స్ వున్నా, మీ అలవాట్లు, చిన్న పిల్లలు, పెద్దవారు వగైరా విషయాలు జ్ఞాపకం పెట్టుకుని ముందే అవసరమైన ఏర్పాట్లు చేసుకోండి. ఇంక బయల్దేరండి మరి.

పి.యస్.యమ్. లక్ష్మి

# విషయ సూచిక


| | |
|---|---|
| సమర్పణ | 2 |
| కృతజ్ఞతలు | 3 |
| ముందు మాట | 4 |
| విషయ సూచిక | 7 |
| పంచారామాల చరిత్ర | 9 |
| అమరావతి | 12 |
| సోమారామం | 18 |
| క్షీరారామం | 22 |
| **పాలకొల్లు, పశ్చిమ గోదావరి జిల్లా** | 22 |
| కుమారారామం | 28 |
| మాండవ్య నారాయణ స్వామి ఆలయం | 33 |
| ద్రాక్షారామం | 37 |
| **తూర్పు గోదావరి జిల్లా** | 37 |
| పరిసర క్షేత్రాలు | 48 |
| మావుళ్ళమ్మ ఆలయం | 48 |

శ్రీ శక్తీశ్వరస్వామి దేవాలయం 50

పిఠాపురం 60

పాండవుల మెట్ట 70

**పరిసర పుణ్య క్షేత్రాలు** 75

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1299**

* * *

**Read other books by P.S.M. Lakshmi @**

**http://kinige.com/kbrowse.php?via=author&name=P.+S.+M.+Lakshmi&id=236**